
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 93 | ది.8-6-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ఆసుపత్రిలో చేరిన అధినేత్రి సోనియా గాంధీ

### ఆందోళనలో అభిమానులు



**న్యూఢిల్లీ, జూన్ 7 (వార్తాప్రభ) :** కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ అస్వస్థకు గురి అయ్యారు. ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ సిమ్లాలో ని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీలో ఆమెకు చికిత్స అందిస్తున్నారు. మూడు రోజుల క్రితమే ఆమె ఆసుపత్రిలో చేరగా ఇవాళ వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఆమె ఆరోగ్య పరిస్థితి పై ఇంకా ప్రకటన చేయలేదు. అనారోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అమరావతిలో ఏం జరుగుతోంది?

# చంద్రబాబు ఆరా!



**అమరావతి,జూన్ 7 (వార్తాప్రభ) :** చంద్రబాబు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్టు.. అమరావతి, పోలవరం, బనకచర్ల. ఈ ప్రాజెక్టులను ఒక టైం బౌండ్ పెట్టుకుని మరీ పూర్తి చేయాలని సంకల్పించారు. ముఖ్యంగా అమరావతి విషయాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గతంలో వైసీపీ వచ్చాక.. రాజధానిని నిర్మానుష్యంగా మార్చిన విషయం తెలిసిందే. అంతేకాదు.. రాష్ట్రానికి మూడు రాజధానులు అంటూ ప్రకటించారు. దీంతో రైతులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు అలాంటి పరిస్థితి కల్పించకుండా.. వచ్చే పార్లమెంటు సమావేశాల్లో రాజధానిగా అమరావతిని నోటిఫై(గుర్తించడం) చేయించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇక, మరోవైపు.. ప్రస్తుతం ఉన్న 33 వేల ఎకరాలు కూడా సరిపోవని.. భావిస్తున్న సర్కారు మరో 44 వేల ఎకరాలను సేకరిస్తోంది. వీటిని కూడా భూసమీకరణ విధానంలోనే తీసుకునేందుకు ప్రయత్నంచేస్తోంది. తద్వారా అమరావతిలోనే అంతర్జాతీయ విమానం, పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని పక్కాప్లాన్ చేసుకుంది. అయితే.. దీనికి సంబంధించి సమీకరించాలని భావిస్తున్న భూముల విషయంలో సర్కారుకు అడ్డంకులు వస్తున్నాయి. రైతులు భూములు ఇచ్చేందుకు కొందరు ముందుకు వస్తున్నారు. మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. గతంలో రైతులు ఇచ్చిన భూములకు సంబంధించి ఫ్లాట్లు ఇవ్వలేదని.. కమర్షియల్ ఫ్లాట్లు ఇస్తామని చెప్పి.. ఇప్పటి వరకు ఇవ్వలేదని .. రైతులు చెబుతున్నారు. అదేవిధంగా చాలా మంది పాత రైతులకు కౌలు కూడా ఇవ్వడం లేదని అంటున్నారు. దీనికి చంద్రబాబు తనదైన శైలిలో మార్గం చూపిస్తానని వారికి నచ్చ జెబుతున్నారు. కాగా.. ఇప్పుడు మరో సంచలన వ్యవహారం తెరమీదికి వచ్చింది. రైతులను వైసీపీ నాయకులు బెదిరిస్తున్నారని.. తాజా ల్యాండ్ పూలింగు విషయంలో రైతులను ఆందోళన పరుస్తున్నారని సర్కారుకు సమాచారం అందింది. అంతేకాదు.. మళ్లీ వైసీపీ వస్తే.. అప్పుడు రాజదానిని నిలిపి వేస్తామని కూడా వారు చెబుతున్నట్టు సీఎం చంద్రబాబు చెవిలో పడింది. దీంతో శనివారం ఉదయం హుటాహుటిన అధికారులను అక్కడకు పంపించిన చంద్రబాబు అసలు ఏం జరుగుతోందో రైతుల నుంచి వివరాలు సేకరించాలని సూచించారు. దీనిని బట్టి తదుపరి చర్యలు కఠినంగా ఉంటాయని కూడా ఆయన హెచ్చరించినట్టు తెలిసింది.

# భవిష్యత్తు అంతా గ్రీన్ పవర్ దే

- గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఇప్పటికే లక్ష కోట్ల పెట్టుబడి కి ఎం ఓ యు లు
- 2030 నాటికి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం
- పెరుగుతున్న డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**హైదరాబాద్,జూన్ 7 (వార్తాప్రభ) :** భవిష్యత్తు అంతా గ్రీన్ పవర్ దే, ఆ మేరకు తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యరంగంగా గుర్తించి, ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. శనివారం కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రామంలో గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం ఆయన స్థానికంగా మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి సంబంధించి లక్ష కోట్ల రూపాయలు విలువైన ఎంఓసి లు జరిగాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. తెలంగాణ రాష్ట్రం 20 25 న్యూ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది, 2029 – 30 నాటికి తెలంగాణ రాష్ట్రంలో 20వేల మెగా గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు వీడియో గాని దృష్టిలో పెట్టుకొని వివిధ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలను అన్వేషిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిగులు విద్యుత్ దిశగా ముందుకు పోతుందని తెలిపారు. ఈ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అవసరం, ఉత్పత్తి పెరగాలంటే విద్యుత్తు సరఫరా పుష్కలంగా ఉండాలి, ఉత్పత్తులు పెరిగితే ఉపాధితో పాటు రాష్ట్ర జీడీపీ పెరుగుతుంది ఇదంతా ఒక చక్రంలా తిరుగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతోంది కేవలం బొగ్గు ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఖర్చు పెరగడంతో పాటు, కాలుష్యం పెరిగి వాతావరణ సమతుల్యం దెబ్బతింటుంది. ఈ నేపథ్యంలో ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు పరుగులు పెడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని దేశాలు సోలార్ తో పాటు విండ్, థర్మల్, అప్పుడు స్టోరేజ్, ఫ్లోటింగ్ సోలార్, హైడ్రోజన్ పవర్ వంటి మార్గాల ద్వారా విద్యుత్తుత్తిని ప్రోత్సహిస్తూ ముందుకు పోతున్నాయని తెలిపారు. పగలు సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ ను స్టోరేజీ చేసుకొని, రాత్రివేళ పంపుడు స్టోరేజ్ ద్వారా పీక్ అవర్స్ లో విద్యుత్తు ఉత్పత్తి చేయడం విదేశాలకు సరఫరా చేస్తున్న గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును కంపెనీ యాజమాన్యం ఆహ్వానం మేరకు గ్రీన్ పవర్ ఉత్పత్తి పరిశీలనకు కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రామానికి వచ్చినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. గ్రీన్ కో పవర్ కంపెనీ అనుకున్న సమయానికి విద్యుత్తు ఉత్పత్తిని ప్రారంభించడం అభినందించదగిన విషయం అన్నారు. వారు 4వేల ఎకరాల విస్తీర్ణంలో ఒకే చోట సోలార్, విండ్, పంపుడ్ స్టోరేజీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ప్రపంచంలోనే మొదటిసారి అని తెలిపారు. గ్రీన్ కో కంపెనీ సోలార్ ద్వారా నాలుగు వేల మెగావాట్లు, విండ్ పవర్ ద్వారా వేయి మెగావాట్లు, పంపుడు స్టోరేజీ ద్వారా 1,680 మెగావాట్లు మొత్తంగా ఒకే చోట 6,680 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి అభినందించదగిన విషయం అన్నారు. దేశంలో భవిష్యత్తులో గ్రీన్ కో వంటి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున రావాల్సిన అవసరం ఉందని అన్నారు.

**గ్రీన్ కో పవర్ ప్రాజెక్టును సందర్శించిన డిప్యూటీ సీఎం**

గ్రీన్ కో పవర్ ప్రాజెక్టు సందర్శనలో భాగంగా భాగంగా డిప్యూటీ సీఎం ప్రాజెక్ట్ సైట్‌పై హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. క్లోజ్డ్–లూప్ పంప్డ్ స్టోరేజ్ సిస్టమ్‌కు సంబంధించిన ఎగువన మరియు కింది రిజర్వాయర్లు, పవర్‌హౌస్ కాంప్లెక్స్, ఆధునిక సబ్ స్టేషన్ వంటి కీలక మౌలిక సదుపాయాలను పరిశీలించారు. గ్రీన్‌కో సంస్థకు చెందిన ఇంజినీర్లు మరియు నిర్వహణ బృందంతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి, ఈ ప్రాజెక్టులో సోలార్ పవర్, విండ్ పవర్ మరియు రోజుకు రెండు సార్లు నాలుగు గంటల నిల్వ సామర్థ్యంతో కూడిన 1,680 మెగావాట్ల హైడ్రో పవర్ నిల్వ వ్యవస్థ కలిపి నిర్వహిస్తున్న విధానాన్ని డిప్యూటీ సీఎం తన అధికార బృందంతో కలిసి పర్యటించారు. డిప్యూటీ సీఎం వెంట ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, జెన్ కో సిఎండి హరీశ్, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై

# జగన్ ఆందోళన..

### ఆదాయం ఏకంగా 24.20 శాతం తగ్గింది



**తాడేపల్లి,జూన్ 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాదితో పోల్చితే రాష్ట్ర ఆదాయం ఏకంగా 24.20 శాతం తగ్గింది అంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారింది. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు జగన్. గత ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు అత్యధికంగా 3,354 కోట్లు ఉన్నట్లుగా ప్రభుత్వం ప్రకటన చేసింది.కానీ, ఇది అబద్ధమని కాగ్ నివేదిక వాస్తవ లెక్కలను ప్రకటించిందన్నారు.2024 ఏప్రిల్ తో పోల్చితే 2025 ఏప్రిల్ లో ప్రభుత్వ ఆదాయం ఏకంగా 24.20 శాతం తగ్గింది.ఈ వాస్తవాలను కాగ్ నివేదిక బయట పెట్టగానే ప్రభుత్వ కుట్రపూరితంగా వ్యవహరించింది. ఏప్రిల్ విషయాలు చెప్పకుండా మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుందని దుయ్యబట్టారు..ఇక, సర్దుబాటు కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన 796 కోట్ల రూపాయలు తగ్గిందనీ, అందువలన జీఎస్టీ ఆదాయాలు తగ్గాయని ఏపీ ప్రభుత్వం ప్రకటించిందని విమర్శించారు వైఎస్ జగన్.. నిజానికి సర్దుబాట్లన్నీ లెక్కించిన తర్వాతనే నికర జీఎస్టీని లెక్కగడతారు. కానీ, జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలను చేస్తోందని ఆరోపించారు.. టీడీపీ ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయి. దాన్ని బట్టి చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉందన్నారు జగన్.. గతేడాదితో పోల్చితే పన్ను ఆదాయాలు 12.21 శాతం తగ్గాయి.. పన్నేతర ఆదాయాలు 22.01 శాతం తగ్గాయని గణాంకాలు బయటపెట్టారు.. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మరింత ఆందోళన కలిగించే అంశం అంటూ.. 2024 ఏప్రిల్.. 2025 ఏప్రిల్‌కు సంబంధించిన రెవెన్యూ, జీఎస్టీ వసూళ్లకు సంబంధించిన కాగ్ పట్టికలను కూడా జత చేస్తూ ట్వీట్ చేశారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..

# పెట్టుబడులకు ఏపీ అనుకూలం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- ఏపీలో పెట్టుబడులకు 'కిటెక్స్ గార్మెంట్' ఆసక్తి
- త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ
- ఏపీ పెట్టుబడులకు అనువైన ప్రాంతం
- 10 నెలల కాలంలోనే రూ.9.70 లక్షల కోట్ల పెట్టుబడుల రాక
- కేరళలోని కంపెనీ ప్రధాన కార్యాలయం సందర్శన
- సంస్థ నిర్వహణపై మంత్రి సవిత ప్రశంసలు





**అమరావతి,జూన్ 7 (వార్తాప్రభ) :** టెక్స్ టైల్స్ రంగంలో ప్రపంచ శ్రేణి దిగ్గజ కంపెనీ కిటెక్స్ గార్మెంట్స్ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ యాజమాన్యం భేటీ కానుందని వెల్లడించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సవిత శనివారం సందర్శించారు. అక్కడ తయారవుతున్న దుస్తులను పరిశీలించి, ఉద్యోగులతోనూ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిటెక్ గార్మెంట్స్ చైర్మన్ సాబు జాకబ్ తో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరవాత ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గంగా మారిందన్నారు. కేవలం పది నెలల కాలంలో రూ.9.70 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఏపీకి తరలొచ్చాయన్నారు. పీఎం నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలిస్తోందన్నారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్, నీటి సౌకర్యం సహా అన్ని మౌలిక వసతులు కల్పనకు తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా ఏపీలో చేనేత రంగం అభివృద్ధి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కేరళలలో పెట్టుబడుదారులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కిటెక్స్ యాజమాన్యంతో భేటీ అయినట్లు మంత్రి సవిత వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు సమీపంలో బెంగుళూరు విమానాశ్రయంతో పాటు కృష్ణపట్నం పోర్టు, రైల్వే కనెక్టవిటీ కూడా ఉందని, దీనివల్ల ఉత్పత్తుల ఎగుమతులు ఎంతో అవకాశముందన్నారు. కర్నూల్ లో పత్తి ఎక్కువగా ఉత్పత్తవుతోందని, కిటెక్స్ గార్మెంట్స్ కావాల్సిన రా మెటీరియల్ అక్కడి నుంచే సరఫరా చేయొచ్చునని మంత్రి సవిత వెల్లడించారు.

**కిటెక్స్ నిర్వహణ భేష్..** కిటెక్స్ గార్మెంట్ నిర్వహణపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. లాభార్జనతో కాకుండా నైతిక విలువలతో వ్యాపార నిర్వహణ చేస్తోందన్నారు. 15 వేల మంది ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా గౌరవిస్తుండడంపై కిటెక్స్ యాజమాన్యాన్ని కొనియడారు. చేనేత రంగంలో కేరళలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న సంస్థగా నిలిచిందన్నారు. దుస్తుల తయారీలో ప్రపంచంలో రెండో అతిపెద్ద సంస్థగా కిటెక్స్ గుర్తింపు పొందిందన్నారు. ఇటీవలే తెలంగాణాలో కిటెక్స్ రూ.3,600 కోట్లు పెట్టుబడులు పెట్టిందని, ఆ రాష్ట్ర టెక్స్ టైల్స్ ఉత్పత్తిలో 15 శాతం వాటా ఈ సంస్థదేనని మంత్రి సవిత వెల్లడించారు.

**ఏపీలో కిటెక్స్ పెట్టుబడులపై హర్షం..** ఏపీలోనూ కిటెక్స్ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేస్తూ, సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో సీఎం చంద్రబాబుతో భేటీకి ఏర్పాటు చేస్తామన్నారు. సీఎంతో భేటీలో తమ పెట్టుబడి ప్రణాళికలను కిటెక్స్ యాజమాన్యం వివరించనుందన్నారు. ప్రపంచ శ్రేణి సంస్థ కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టంచేశారు. అంతకుముందు మంత్రి సవిత కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆమెతో పాటు ఆ సంస్థ ఎండీ సాబు జాకబ్, ఇతర సిబ్బంది ఉన్నారు.

# హైదరాబాద్ లో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం..



**హైదారాబాద్,జూన్ 7 (వార్తాప్రభ) :** ఆస్తమా రోగులకు బత్తిన సోదరులు ప్రతీ ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో రేపటి నుండి అంటే ఆదివారం నుండి రెండు రోజుల పాటు జరిగే చేప ప్రసాదం పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తెలిపారు. చేప ప్రసాదం నిర్వాహకుడు బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రోగులు, వారి సహాయకుల కోసం భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. మృగశిర కార్తె సందర్భంగా బత్తిన సోదరులు పంపిణీ చేసే చేప ప్రసాదం పంపిణికి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమయ్యే చేప మందు పంపిణీ సోమవారం కూడా కొనసాగనుంది. దీనితో ఈ చేప ప్రసాదం పంపిణీకి కేవలం తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఒడిసా, చత్తీస్ ఘఢ్ తదితర రాష్ట్రాల నుంచి అస్తమా బాధితులు వస్తుంటారు. ఫిష్ మెడిసిన్ తీసుకునేందుకు గాను ఇప్పటికే ఎగ్జిబిషన్ మైదానానికి ఉబ్బస వ్యాధిగ్రస్తులు రావడం మొదలు కాగా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు షెడ్లు, ఫ్లడ్ లైట్లు, క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచారు. జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్, జల మండలి మంచినీటి సరఫరా ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీని దివంగత బత్తిన హరినాథ్ గౌడ్ కుమారుడు అమర్ నాథ్ గౌడ్, సోదరుడు గౌరీశంకర్ లు పంపిణీ చేయనున్నారు..

## ఎన్టీఆర్ సేవా పురస్కార గ్రహీత డా. హరి ప్రసాద్ కి ఎ.పి.ఎం.పి.ఎ. సత్కారం



**మైలవరం,జూన్ 7 (వార్తాప్రభ) :** వైద్య రంగం లో విశిష్ట సేవల ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మహాదేవ్ హాస్పిటల్ అధినేత డా. గరికపాటి. హరిప్రసాద్ కు ఎన్టీఆర్ సేవా పురస్కారాన్ని అందించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొపెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరాం యాదవ్ డా. హరిప్రసాద్ ని కలిసి అభినందనలు తెలిపారు. అత్యుత్తమ వైద్య సేవలను పేద ప్రజల కు అందుబాటులో తెచ్చిన డా. హరిప్రసాద్ మరిన్ని అవార్డులు సాధించాలని ఈ సందర్భంగా అయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఎ పి ఎం పి ఎ రాష్ట్ర కార్యదర్శి రమణ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి. చైతన్య, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొడ్డు విజయ్ బాబు, మైలవరం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్. చిట్టిబాబు లు పాల్గొని డా. హరిప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలి

- అక్రమ కూల్చివేత పై విచారణ జరపాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ.




**విజయవాడ,జూన్ 7 (వార్తాప్రభ) :**నగరంలోని శాతవాహన కళాశాల భవనాలను రాత్రికి రాత్రి కూల్చివేయడం పై సమగ్ర దర్యాప్తు చేపట్టి భూకబ్జా కు పాల్పడిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని కళాశాలను ప్రభుత్వ ఆద్వర్యంలో నిర్వహించాలని సీపీఐ రాష్ట కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు.నేటి ఉదయం రామకృష్ణ, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు లు ఘటనా స్థలాన్ని సందర్శించడం జరిగింది. అయితే కళాశాల మైదానం సందర్శనకు పోలీ సులు అనుమతి

- 7లో

## శిల్పారామం లో అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు







**శేరిలింగంపల్లి,జూన్ 7 (వార్తాప్రభ)** :మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం భరతనాట్యం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి రాజేశ్వరి తన ప్రదర్శనలో స్వరజతి, జావళి,అర్ధనారీశ్వరం అంశాలను ప్రదర్శించి మెప్పించారు.శ్రీముఖి నృత్యాలయా నాట్యగురువు కుమారి మనస్విని కోసూరు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రంగ పూజ,గజవదాన బెడువే,జయము జయము, ముద్దుగారే యశోద, గరుడ గమన, నారాయణతే నమో నమో,కృష్ణం కలయసఖి, కృష్ణ శబ్దం అంశాలను మనస్విని, అంజనా,రుక్మిణి,హిమశ్రీ,శ్రీలేఖ, భువన,సహస్ర, హారిణి,దివ్య శ్రీ,ఆరాధ్య,శ్రీనిక,రుత్వికా,అన్విక,విజయ పూర్వీక, మాన్విత,హరి హర మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

## ఘనంగా ప్రముఖ సింగర్ క్లైమెంట్ జన్మదిన వేడుక




**శేరిలింగంపల్లి,జూన్ 7 (వార్తాప్రభ)**:.ప్రఖ్యాత గాయకుడు హైదరాబాద్ మాండలిక భాషలో సంగీత ప్రియులను తన గాన మాధుర్యం తో సుమారు మూడు దశాబ్దాలు పైగా సంగీత ప్రియులను ఉర్రూతలూగిస్తూ నేటికి ఫేమస్ ఫ్లోక్ సింగర్ గా విరాజిల్లుతున్న క్లైమెంట్ జన్మదిన సందర్భంగా మల్కాజ్ గిరి లోని ఆయన నివాసం వద్ద అభిమానులు,సంగీత ప్రియుల,పురప్రముఖుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ జన్మదిన వేడుకలలో మియాపూర్ డివిజన్ కి చెందిన బిజెపి అధ్యక్షులు.ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్,దొంతి శేఖర్ ముదిరాజ్,నరేశ్ చారి లు సింగర్ క్లైమెంట్ కి శాలువతో సత్కరించి కేక్ కట్ చేయించి ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.హైదరాబాద్ మాండలిక భాషలో సంగీత ప్రియులను ఆకట్టుకున్న ఫేమస్ ఫ్లోక్ సింగర్ క్లైమెంట్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని ఇంకా మరిన్ని పాటలు పాడుతూ సంగీత ప్రియులను అలరించాలని ఆకాంక్షించారు.

## పేదల పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ.

**బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్**



**కూకట్ పల్లి, జూన్ 7(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ తులసీనగర్ లో ఉన్న రేషన్ షాప్ ముందు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ డివిజన్ బిజెపి అద్యక్షులు ఎత్తరి రమేష్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి మరియు స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాదాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాల నేపథ్యంలో దేశంలో ఉన్న పేదలందరికీ మూడు నెలల ఉచిత బియ్యాన్ని ఒకేసారి ముందస్తుగా అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న విషయాలు ప్రజలకు తెలవక రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తుందన్న భ్రమలో ఉంటున్నారని అందుకే ప్రతి రేషన్ షాప్ లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని అన్నారు. ఏలాంటి విపత్తు వచ్చినా కూడా ప్రజలు ఆకలితో ఉండకూడదన్న ఆలోచనతో మోడీ పేద ప్రజల కోసం ఆలోచన చేసి గొప్ప నిర్ణయం తీసుకుని పేదల పక్షపాతిగా నరేంద్ర మోడీ చరిత్రలో నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, కుమార చారి,శ్రీనాథ్,కవిత,కమల్, శ్రీకాంత్,సుబ్బారావు, రాహుల్, రమేష్,సిరి తదితరులు పాల్గొన్నారు...

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి!!

- తాగి బండి నడిపి ప్రాణం మీదికి తెచ్చుకోకు
- నీకోసం, నీ కుటుంబం కోసం రూల్స్ పాటించు
- పార్కింగ్ సమయంలో ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు
- అతివేగం అన్ని అనర్థాలకు కారణం
- రామగుండం ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నివారించేందుకు ప్రతి ఒక్కరు నిబంధనలు తెలుసుకోవాలని, తూచా తప్పకుండా పాటించాలని రామగుండం ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం ఏసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమాలను క్లుప్తంగా వెల్లడించారు. సమాజంలో వాహనాలు, జనాభా సంఖ్య పెరుగుతుండడంతో రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయన్నారు. నిబంధనలు పాటించని కారణంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటిస్తూ ప్రయాణాల్లో అందరికి ఆమోద యోగ్యంగా ఉండే విధంగా వ్యవహరించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిబుల్ రైడింగ్ చేయరాదని అన్నారు. ఆటో మ్యాజిక్ తదితర వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అన్నారు. మద్యం తాగి అధికవేగంతో వాహనాలు నడపవద్దని, సీటు బెల్ట్ తప్పనిసరిగా వాడాలని తెలిపారు. తాగి బండి నడిపి ప్రాణం మీదికి తెచ్చుకోకు అని నీకోసం, నీ కుటుంబం కోసం రూల్స్ పాటించు అని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు

- జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ పంపిన పత్రికప్రకటనలో వెల్లడి.
- స్థానిక పోలీసు అధికారులకు, పోలీసులకు ధన్యవాదాలు తెలియజేసిన ముస్లిం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ పాషామియా, టి.కాలేషా.





**జవహర్ నగర్, జూన్, 07:(వార్తా ప్రభ)**మేడ్చల్ జిల్లా , కాప్రా మండలం, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల అన్ని ఈద్గాలలో బక్రీద్ ఈదుల్ జుహ ప్రార్థనలు ప్రశాంతంగా ముగిశాయని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా, కార్యదర్శి టి.కాలేషా శనివారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో వెల్లడించారు. వెంకటేశ్వర కాలనీ లో గల పాత ఈద్గాలో షేక్ అహ్మద్, వికలాంగుల కాలనీ నయా ఈద్గాలో సయ్యద్ ముబషీర్ అలియాస్ అబ్బు, ఎం.డి. మునవర్, సయ్యద్, మౌలానా, అక్తర్, మోఇనుద్దీన్, అంబేద్కర్ నగర్ ఈద్గాలో ఎం. డి. ఉమర్ షరీఫ్, నూరుద్దీన్ అలియా అక్రమ్, మల్కారం ఈద్గాలో ఎం.డి. షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఫరానగర్ ఈద్గాలో ఎం.డి. కరం ఖాన్, అరుంధతి నగర్ ఈద్గాలో షేక్. సుల్తాన్, వై.యస్.ఆర్.నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గాలో ఎం.డి .జావిద్ ఆధ్వర్యంలో బక్రీద్ ప్రార్ధనలు ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు. ప్రార్థనలు అనంతరం ఒకరినొకరు తమ అలింగనాలతో బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారని గుర్తుచేశారు. జవహర్ నగర్ లోని అన్నివర్గాల ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయుఆరోగ్యాలతో జీవించేలా కరుణించాలని అల్లాహుత అల్లా ను ప్రార్థించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కోరిన వెంటనే అన్నిరకాల భద్రత చర్యలు చేపట్టి, ప్రశాంతంగా ప్రార్థనలు జరిగేలా చూసిన పోలీసు అధికారులకు, పోలీసులకు ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎం.డి. పాషామియా, టీ. కాలేషతో పాటు కమిటీ సభ్యులు షేక్. హబీబ్, ఎం.డి. షఫీ, హకీమ్ ఖాన్ సాబ్, ఎం.డి. వహీద్ , సోహెల్, మోహిత్, మౌలానా అఫ్జల్ ఇస్మాయిల్ మస్తాన్ తదితరులు మతం కంటే గుణం గొప్పదని, ప్రేమ, పరమత సహనం, గౌరవ భావం కలిగి, సఖ్యతతో కలిసి మెలిసి మెలిగేలా అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని అల్లాను ప్రార్ధించారు.

# పదేండ్ల నిరీక్షణకు తెల్ల రేషన్ కార్డులతో తెర!!

- ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- సంక్షేమ పథకాలకు కేర్ ఆఫ్ అడ్రస్ కాంగ్రెస్
- పజల కళ్ళల్లో ఆనందం ప్రజా పాలన ధ్యేయం

**రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**పదేండ్ల నిరీక్షణకు తెల్ల రేషన్ కార్డులతో తెరదించామని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శనివారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం మండల 194 మంది లబ్ధిదారులకు కొత్త తెల్ల రేషన్ కార్డులను అందించారు శాసనసభ్యులు రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. సంక్షేమ పథకాలకు కేర్ ఆఫ్ అడ్రస్ కాంగ్రెస్ అని ప్రజల కళ్ళల్లో ఆనందం ప్రజా పాలన ధ్యేయం అని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు నిర్లక్ష్యానికి గురికాబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, నాయకులు దోచుకొని దాచుకోవడానికి ఆలోచన చేశారే తప్ప ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందిద్దామనే ఆలోచన ఏనాడు చేయలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ఇవన్నీ ప్రజలకు అందజేస్తుంటే తట్టుకోలేని బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా, సభల్లో చేస్తుండడం సిగ్గుచేటని మండిపడ్డారు. పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తూ సంక్షేమ పథకాల అందిస్తున్నామని అన్నారు. ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం ఎమ్మార్వో రవీందర్ పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం!!

- ఇండియన్ కాఫీ హౌస్ సేవలు ఆదర్శనీయం
- సురక్షితమైన,పరిశుభ్ర భోజనం అందించడం అభినందనీయం
- ఎన్టీపీసీ అధికారి బిజోయ్ కుమార్ శిక్దార్




**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీపీసీలో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హెచ్ఆర్ డిపార్ట్మెంట్ హెడ్ బిజోయ్ కుమార్ శిక్దార్ ఇండియన్ కాఫీ హౌస్ ద్వారా రుచికరమైన భోజన సేవలు అందిస్తున్న సిబ్బందిని ఘనంగా ప్రశంసించారు. ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారి బిజోయ్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...... ఇండియన్ కాఫీ హౌస్ సేవలు ఆదర్శనీయం అని అలాగే సురక్షితమైన,పరిశుభ్ర భోజనం అందించడం అభినందనీయం అని సంతోషం వ్యక్తం చేశారు. ఇండియన్ కాఫీ హౌస్ (ఐసిహెచ్) మేనేజర్ కార్తికేయన్ అతని బృందాన్ని ఘనంగా సత్కరించారు. కాఫీ హౌస్ సభ్యులు తీసుకుంటు చౌరవపట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యంత సురక్షితమైన ప్రమాణాలు పాటిస్తూ ఉద్యోగుల అధికారుల కార్మికుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్న ఇండియన్ కాఫీ హౌస్ మునుముందు కూడా విశిష్ట సేవలు అందించాలి అని ఆకాంక్షించారు. ప్రవీణ్ కే చౌదరి, జితేంద్ర కుమార్, ఆదేశ్ కుమార్ పాండే కృతజ్ఞతా పత్రాలను అందించారు.

## మహిళతో భర్త అక్రమ సంబంధం చితకబాదిన భార్య

**మహబూబాబాద్, జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వోయో లాడ్జిలో మాజీ కౌన్సిలర్ గోగుల రాజు, మరో మాజీ కౌన్సిలర్ జయశ్రీ తో కలసి వివాహేతర సంబంధం కొనసాగిస్తుండగా భార్య అనురాధ రెడ్ హ్యాండ్ గా పట్టుకొని భర్త, జయశ్రీ లను చితకబాదింది.పట్టణంలోని గోగుల బజార్ కు చెందిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ గోగుల అనురాధ కథనం ప్రకారం భర్త రాజుతో 13 వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ జయశ్రీ తో కొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. ఈ విషయం పై రెండు సార్లు గొడవ జరిగి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది..కొన్ని సంవత్సరాల నుండి జయశ్రీ రాజు దంపతులకు భరోసా సెంటర్ లో కౌన్సిలింగ్ ఇస్తుంది..దీన్ని అడ్డు పెట్టుకొని గోగుల రాజుతో పరిచయం పెంచుకుని ని పోలీస్ అండదండలు తనకు ఉన్నాయని నమ్మించి వివాహేతర సంబంధం కొనసాగిస్తుంది. ఇటీవలే ప్రారంభమైన వోయో నీ లాడ్జిలో ఉన్న వీరిని వెంబడించిన అనురాధ ఆగ్రహావేశానికి గురై భర్త తో పాటు జయశ్రీ లపై దాడి చేసింది.

# హైదరాబాద్

## పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత!!

- మొక్కలు పెంచి చక్కటి వాతావరణం భావితరాలకు అందిద్దాం
- కాలుష్యాన్ని నివారిద్దాం... ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలుకుదాం
- ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగులను వాడండి
- సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ ఉద్యోగులకు, కార్మికులకు, అధికారులకు సూచనలు చేశారు. ఈ మేరకు శనివారం జీఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ వేడుకల సందర్భంగా కార్మికులకు, ఉద్యోగులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ...... మొక్కలు పెంచి చక్కటి వాతావరణం భావితరాలకు అందిద్దాం అని తెలిపారు. కాలుష్యాన్ని నివారిద్దాం... ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలుకుదాం అని సూచించారు. ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగులను వాడండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉన్నత అధికారులు గోపాల్ సింగ్ , కర్ణ నాయక్, హనుమంతరావు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతిరూపంగా నిలిచేదే బక్రీద్

- శాసనసభ్యులు అరికపూడి గాంధి



**శేరిలింగంపల్లి,జూన్ 7 (వార్తాప్రభ)**:బక్రీద్ పర్వదినంను పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన ముస్లిం సోదరులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని,చాలా పవిత్రమైన పండుగ అని,మత సామరస్యానికి ప్రతీక అని,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దల తో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికి బక్రీద్ పర్వదిన శుబాకాంక్షలు తెలియచేయడం జరిగినది,బక్రీద్ చాలా పవిత్రమైన పండుగ అని,మత సామరస్యానికి ప్రతీక అని,ముస్లిం సోదరులందరు.పండుగను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా,సంతోషకరంగా జరుపుకోవాలని కోరడం జరిగినది.బక్రీదు పండుగను విజయవంతంగా,ఆనందముగా జరుపుకోవాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి,ప్రసాద్,రామచంద్రారెడ్డి,అనిల్ మరియు ముస్లిం సోదరులు ఇస్మాయిల్,మున్నా,కైసర్,చాంద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కులాలను, మతాలను సమానంగా చూస్తున్న సెక్యులర్ వాది ముఖ్యమంత్రి రేవంత్.

**కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**





**శేరిలింగంపల్లి,జూన్ 7 (వార్తాప్రభ)**:పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా,మాదాపూర్ డివిజన్ పరిధిలోని కనమేట్, భిక్షపతి నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్ నందు నిర్వహించిన ప్రార్ధనలో పాల్గొని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని,అన్ని కులాలు,మతాలను సమానభావంతో చూస్తున్న సెక్యులర్ నాయకుడు సీఎం ఏ.రేవంత్ రెడ్డి అని,హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా నందు ప్రభుత్వం తరపున నమాజ్ పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,సయ్యద్ గౌస్,సయ్యద్ తహెర్,లాలూ పటేల్,ముజీబ్, నుమాన్ బీన్ సయ్యద్,ఎస్ కె యూసుఫ్,సయ్యద్ పాషా,ఎం డి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## భవిష్యత్తు ఏపీ.. మేధావుల ఆందోళన.. రీజనేంటి ..!

ఏపీ రాజకీయాలపై మేధావి వర్గం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇది వాస్తవం. పార్టీలకు అనుకూలంగా ఉండే వారిని పక్కన పెడితే.. ఒకింత రాష్ట్రంపై బాధ్యత, అవగాహన ఉన్నవారు.. చాలా వరకు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. -ప్రస్తుతం ఉన్న పరిణామాలు.. ఏపీ భవిష్యత్తును మరింత శాసించేలా ఉన్నాయి. ఈ విషయంలో పార్టీలు.. ముఖ్యంగా అధికారంలో ఉన్నవారు.. జాగ్రత్తలు తీసుకోవాలి- అని పలు టీవీ డిబేట్లలో మేధావులు సూచిస్తున్నారు.ఇది ఒక్కరు చెబితే.. ఏమోలే అనుకోవచ్చు. కానీ, బాధ్యతగా ఉండే మేధావులు, ఇంటలెక్చువల్స్ కూడా ఇదే మాట చెబుతున్నారు. దీనికి ప్రధానంగా మూడు కారణాలను వివరిస్తున్నారు. 1) పార్టీల పరంగా జరు గుతున్న కార్యక్రమాలు. రాష్ట్రంలో 2024లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ పోయి. కూటమిపార్టీలు వచ్చాయి. అయితే.. రాజకీయంగా అనేక నియోజకవర్గాల్లో దాడులు చోటు చేసుకున్నాయి. మొదట్లో ఎక్కువగా ఉన్నా.. ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. వీటిని అరికట్టకపోతే.. రేపు ప్రభుత్వం మారితే మళ్లీ ఇవే పునరావృతమవుతాయని చెబుతున్నారు.2) ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయాలు.. ఈ విషయంలోనూ మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు వైసీపీ ఇచ్చిన కాంట్రాక్టులను రద్దు చేస్తే.. (మళ్లీ ప్రారంభిస్తామని అప్పట్లో బొత్స సత్యనారాయణ ప్రకటించారు. కానీ.. (ప్రారంభించలేదు) ఇప్పుడు కూటమి సర్కారు కూడా అదే బాటలో వెళ్తోందని మేధావులు అంటున్నారు. రేపు మళ్లీ ప్రభుత్వం మారే అవకాశం ఉంటే.. మార్పులు అని వార్యంగా జరుగుతాయని.. తద్వారా.. ప్రజలకు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈ క్రమంలో వలంటీర్లు, రేషన్ బళ్లను వారు ఉదాహరణగా చెబుతున్నారు.3) రాజకీయ చాతుర్యం.. ఇది మరింత ప్రమాదకర ధోరణికి పెరిగిందని అంటున్నారు. రాజకీయంగా జరుగుతున్న కొన్ని పనులు ప్రస్తుత కూటమి అయినా.. గత వైసీపీ అయినా.. చేయడం మంచిది కాదని అంటున్నారు. ప్రస్తుతం పోలీసు, సీఐడీ సహా అన్ని వ్యవస్థలు కూడా.. -పెద్దల నేరాలపై-నే దృష్టి పెట్టాయి. దీంతో సామాన్యులకు పోలీసులు, ఇతర అధికారులు అందుబాటులో లేకుండా పోయారన్నది వారి వాదన. రేపు ప్రభుత్వం మారితే తిరిగే పరిస్థితి ఎదురైతే.. సామాన్యుల పరిస్థితి ఇబ్బందేనని అంటున్నారు. అయితే.. ప్రభుత్వం మారబోదని కూటమి చెబుతున్న విషయం గమనార్హం. కానీ.. ప్రజాస్వామ్యంలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరుకదా! అంటున్నారు మేధావులు.

## ఘోస్టు ఉద్యోగులపై దృష్టి పెట్టాలి

**విశాఖపట్నం జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**విశాఖ జీవీఎంసీలో కొంతమంది ఘోస్ట్ ఉద్యోగులు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీనిపై అధికారులు దృష్టిసారించి ఉద్యోగానికి రాకున్నా జీతం తీసుకుంటున్నవారి సంగతి తేల్చాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. 68వ వార్డు పరిధిలో విశాఖ డెయిరీ వ్యర్థాలను వెనక్కి వదిలేస్తుండడంతో వ్యవసాయ భూములు నాశనం అవుతున్నందున ప్రత్యేకంగా డ్రెయిన్ నిర్మించాలని కోరారు. గాజువాక నుంచి ఎలమంచిలి వరకూ రాష్ట్ర రహదారిని అభివృద్ధి చేయాలని కోరారు. విశాఖ నగర అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పనిచేస్తున్నారని, త్వరలోనే యువ అధికారిని జీవీఎంసీ కమిషనర్‌గా నియమిస్తారని తెలిపారు.

## డ్వాక్రా మహిళలకు లక్ష

**విజయవాడ, జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్‌లోని డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం 'ఎన్టీఆర్ విద్యా సంకల్పం' పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా 4% వడ్డీకే రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం అందిస్తారు. కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. డ్వాక్రా మహిళల పిల్లల చదువు కోసం ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టింది. సెర్ప్ ఆధ్వర్యంలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తారు. ఈ పథకానికి ఎన్టీఆర్ విద్యా సంకల్పంగా పేరు పెట్టాలని అధికారులు ప్రతిపాదించారు. ఇది కేజీ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులందరికీ వర్తిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు. స్త్రీనిధి నుంచి తీసుకున్న రుణాన్ని పిల్లల చదువు కోసమే ఉపయోగించాలి. ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం కొనుగోలు చేయొచ్చు. సాంకేతిక విద్యకు కూడా ఈ డబ్బును ఉపయోగించవచ్చు. ఊరి నుంచి దూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైకిల్ కొనుక్కోవడానికి కూడా అనుమతి ఉంది. డబ్బును దేనికోసం ఖర్చు చేశారో రసీదులు స్త్రీనిధి అధికారులకు ఇవ్వాలి.ఏపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు 4% వడ్డీకే రుణాలు ఇవ్వనుంది. స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం తీసుకోవచ్చు. పిల్లల చదువుకు భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. దీని ద్వారా పేద విద్యార్థులు ఉన్నత విద్యనఅభ్యసించవచ్చు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం స్త్రీనిధి డ్వాక్రా సభ్యులకు 11% వడ్డీతో రుణాలు ఇస్తోంది. అయితే, పిల్లల చదువు కోసం వడ్డీ రేటును తగ్గించారు. తల్లిదండ్రులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.డ్వాక్రా మహిళలు రుణాన్ని వాయిదాల రూపంలో చెల్లించవచ్చు. తీసుకున్న మొత్తాన్ని బట్టి కనీసం 24 నెలల నుంచి గరిష్టంగా 36 నెలల వరకు గడువు ఉంటుంది. ఈ పథకం కోసం ఏడాదికి రూ.200 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రుల చేతిలో డబ్బులు లేక బయట ఎక్కువ వడ్డీలకు తెచ్చి అప్పులపాలవుతున్న విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం.. వారికి చేయూతగా నిలిచేందుకు కొత్త పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని భావిస్తున్నారుమరోవైపు రాష్ట్రంలో 138 అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు రూ.11.52 కోట్లు విడుదలకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా .. ఒక్కో కేంద్రాన్ని రూ.12 లక్షలతో నిర్మించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజన ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన సేవలందించేందుకు ఈ చర్యలు చేపట్టింది.

## చింతలపూడి మండలంలో,ఎమ్మెల్యే పల్లె నిద్ర

**ఏలూరు, జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి):** చింతలపూడి మండలంలో నాగిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి కూటమి తలపెట్టిన పల్లె వెలుగు- స్వర్ణగ్రామం పథకంలో భాగంగా గ్రామాభివృద్ధిని ప్రోత్సహించేందుకు చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా హెచ్ ఓ కన్వెన్షన్ లో ప్రత్యేక ప్రార్థనలు







**విజయవాడ పశ్చిమ జూన్ 7 : (వార్తా ప్రభ ప్రతినిధి)**బక్రీద్ సందర్భంగా భవానిపురం ఊర్మిళా నగర్ వద్ద ఉన్న హెచ్ ఓ కన్వెన్షన్ లో వందలాది మంది ముస్లిం సోదరులు బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఉమర్ ఫారుక్ సిద్ధిక్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ విశిష్టతను వివరించారు . తెలుగుదేశం రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్ మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్థిల్లాలని కోరుతూ అల్లాహ్ ను ప్రార్థించడం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎస్ కె. బాజీ మాట్లాడుతూ విశ్వ మానవాళి శ్రేయస్సు కాంక్షిస్తూ బక్రీద్ ప్రార్థనలు నిర్వహించామని చెప్పారు. హెచ్ ఓ కన్వెన్షన్ లో ప్రార్ధనలు నిర్వహిస్తున్నందుకు కన్వెన్షన్ అధినేత దుర్భేసుల హుస్సేన్ కు అభినందనలు తెలిపారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్భేసుల హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ హెచ్ ఓ కన్వెన్షన్ లో రంజాన్, బక్రీద్ ప్రార్థనలు నిర్వహిస్తుండటం, ఆయా ప్రార్థనల్లో వందలాదిమంది ముస్లిం సోదరులు పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మౌలానా రియాజుద్దీన్, సలీం, షేక్ రహీం ఇబ్రహీం, షేక్ అమీర్, షేక్ జియాన్, దుర్భేసుల పెద్ద ఖాసిం, దుర్భేసుల మీరావలి , దుర్భసుల చిన్న ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ఉంటే మా దృష్టిలో పెట్టండి..

● పరిష్కరించకపోతే మా పొరపాట్లు ఎత్తి చూపండి ● హెల్మెట్ వినియోగం విషయంలో వాహన చోదకుల్లో 95 శాతం మార్పులు తెచ్చాము. ● దయచేసి పొంతన లేని సందర్భాల్లో హెల్మెట్ అంశం ప్రస్తావించి మమ్మల్ని ఇబ్బందులు పెట్టొద్దు ● నగర ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ విజ్ఞప్తి







**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఓ వార్త పత్రిక నందు "డ్రగ్స్ ఏ కొరియర్ " అను శీర్షిక ప్రచురించిన సదరు వార్తంశంలో "హెల్మెట్ కేసుల పైనే దృష్టి " అని వ్రాస్తూ నగరంలో అరాచక శక్తులు పెట్రేగి పోతున్నాయి, రౌడీ షీటర్స్ రెచ్చిపోతున్నారు , నిత్యం ఏదో ఒక ప్రాంతంలో జరగుతున్నాయి జరుగుతున్నాయి, అనేక ప్రాంతాలలో చిల్లర దొంగతనాలు జరుగుతున్నాయని రాశారు వాహనాల చోదకుల ప్రాణ రక్షణ కోసం తాము నిరంతరం విధులు నిర్వహిస్తున్నామని రాశారు మనిషికి అత్యంత విలువైన ప్రాణాలు కాపాడే ధ్యేయంతో తాము,తమ సిబ్బంది ఎండనక వాననక నిలువు గాళ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్నామని తమకు అండగా నిలబడి ప్రోత్సాహించలేగాని ఇలా విమర్శలు గుప్పించడం బాధగా ఉందని ఏ డి సి పి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.చైన్ స్నాచింగ్స్ జరుగుతున్నాయి అని వ్రాస్తూ, ముఖ్యంగా హెల్మెట్ లేని వాహన దారులపై జరిమానాలు విధిస్తూ నాలుగు నెలలుగా పని చేస్తున్నారు . ఒక్క బందర్ రోడ్డు లోనే నాలుగు ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేస్తూ భారీగా జరిమానాలు అవగహన బెంబేలెత్తిస్తూన్నారు కోర్టు ఆదేశాలు ఉన్నా బెంబేలెత్తిస్తున్నారు. తాళం చెవులు తీసుకుంటూ బెంబేలెత్తిస్తున్నారని రాశారు. ఇది అవాస్తవమని ఖండిస్తున్నామన్నారు. ట్రాఫిక్ విభాగం ముఖ్య ఉద్దేశ్యం ప్రజలు సురక్షితముగా ప్రయాణించే విధముగా ట్రాఫిక్ క్రమబద్దీకరణ , దానితోపాటు రహదారి భద్రతా నియమాలు , మోటారు వాహన చట్టాల పై అవగాహన కల్పించుట , రోడ్డు ప్రమాదాలు నివారించుటకు జాతీయ మరియు అంతర్గత రహదారులలో అవసరమైన మార్పులు ఇతర శాఖల సహకారంతో చేయుట మరియు మోటార్ వాహన చట్ట ప్రకారం ఉల్లంఘనల పై చారులు తీసుకోవడం .పైన ప్రచురించిన వార్తా కథనంలో చెప్పబడినట్లుగా అవి శాంతి భద్రతల విభాగం వారి బాధ్యత. అవి ట్రాఫిక్ వారికి సంబంధం లేకున్నా , వాహన దృష్టి కి వస్తే ప్రథమ కర్తవ్యంగా వారికి అప్పగించడం జరుగుతుందాని ఆయన వివరించారు.

ఇక హెల్మెట్ ధారణ పైనే దృష్టి పెడుతూ భారీ జరిమానాలు వేస్తున్నారనటం సమాజసం కాదు . వారు ప్రచురించిన విధంగానే హై కోర్ట్ ఆదేశాల ప్రకారం కాకుండా ట్రాఫిక్ విధులలో భాగంగా మోటార్ వాహన చట్టం అమలు చేయ వలసిన భాధ్యత నిర్వర్తిస్తిన్నాము . హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తున్నాము, హెల్మెట్ నిబంధన పై నిరంతరం అవగాహన కల్పిస్తూ ఉన్నామని ఆయన తెలిపారు. పై వార్తా కథనం ప్రజలలో ట్రాఫిక్ విభాగం పై దురభిప్రాయం కలిగించేదిగా ఉన్నందున , ఈ విధమైన వార్తలు పోలీసు శాఖ ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీసేవిధంగా వుంది ఇటీవల పటమట , మాచవరం చైన్ స్నాచింగ్స్ వారిని , ట్రాఫిక్ బారికేడ్ లాక్కొని వెళ్లేవారిని పట్టుకోవడం జరిగింది అని తెలుపుతూ డ్రగ్స్ కూడా పోలీసు వారు సమాచారం పై పట్టుకొన్నదే . పాత్రికేయులకు కూడా సామాజిక బాధ్యతగా మాకు సహకారాన్ని అందించాలని ఏ డి సి పి ప్రసన్న కుమార్ విజ్ఞప్తి చేశారు.

# విజయవాడ పశ్చిమ లో ఘనంగా బక్రీద్ వేడుకలు

● వెల్లి విరిసిన మతసామరస్యం ● తమ ఎమ్మెల్యే కోలుకోవాలని సామూహిక ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు ● ప్రార్థన లోపాల్గొన్న ఏపీ బీజేపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ ● పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ..







**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బక్రీద్ త్యాగాలకు ప్రతికగా నిలుస్తుందని బీజేపీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. బీజేపీ సీనియర్ నేత దుర్భేశుల హుస్సేన్,ఆధ్వర్యంలో ఊర్మిళ నగర్ లోని హెచ్ఓ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్ధనల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ బాజీ మాట్లాడుతూ ముస్లింలు ప్రముఖంగా జరుపుకునే త్యాగాల పండుగ బక్రీద్ అన్నారు ఇస్లాం మతాన్ని విశ్వసించే ప్రజల పండుగలలో బక్రీద్ ముఖ్యమైనదని తెలిపారు సంతోషాన్ని జనులందరికీ సమానంగా అందించినప్పుడే సార్ధకత చేకూరుతుందనే సందేశాన్ని ఈ పండుగ తెలుపుతుందన్నారు . ఎమ్మెల్యే సుజనా చౌదరి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆయనకు ఎటువంటి కీడు సంభవించకుండా ఉండాలని అందరం అల్లాని వేడుకున్నామన్నారు.ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ రాగద్వేషాలను వదిలేసి మానవతను వ్యాప్తి చేయాలన్నదే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం అన్నారు ముస్లింలు అత్యంత పవిత్రమైన యాత్ర గా భావించే హజ్ యాత్ర కూడా బక్రీద్ సమయంలోనే ప్రారంభమవుతుందన్నారుదేవుడికి దగ్గర కావడానికి దైవ ప్రవక్తల అడుగుజాడల్లో నడవడానికి హజ్ యాత్రను గొప్ప అవకాశం గా ముస్లింలు భావిస్తారని తెలిపారు. గత నెలలో అనుకోని దుర్ఘటనలో గాయపడి కోలుకుంటున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి కి ఎటువంటి కీడు సంభవించకుండా ఉండాలని ముస్లిం సోదరులందరూ కలిసి అల్లాను ప్రార్థించడంతో అక్కడ మతసామరస్యం వెల్లి విరిసింది. బీజేపీ సీనియర్ నేత దుర్భేశుల హుస్సేన్ మాట్లాడుతూ పశ్చిమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసే మా ఎమ్మెల్యే సుజనా చౌదరి కోలుకోవాలని అనేక సందర్భాల్లో మసీదులలో, మదర్సా లలో ప్రార్ధనలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.ఆ అల్లా చల్లని దీవెనలతో సుజనా చౌదరి త్వరగా కోలుకున్నారని తెలిపారు. కులమతాలకతీతంగా పండుగ వాతావరణం లో బక్రీద్ వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు. ముస్లిం సోదరులందరికీ వారు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత గురువు (హాఫీజ్) ఫరూక్, (ముఫ్తీ) ఎండి రియాజుద్దీన్ సామూహిక ప్రార్ధనలో పాల్గొని పండగ విశిష్టతను తెలిపారు ఇస్లాం సూచించిన సన్మార్గంలో నడిచి పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సలీం , మీరావలి, ఖాసీం ముస్లిం, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు...

# ముస్లిం సోదరులందరికీ పవిత్ర బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు**




**మచిలీపట్నం జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**సమైక్యతను, సమానత్వాన్ని పెంపొందిస్తూ త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవాలని, కృష్ణాజిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ముస్లిం సోదరులు కూడా దేవునిపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగి, ఎదుటివారికి సహాయం చేయాలనీ, సేవాభావం కలిగి ఉండాలని తెలియజేసే బక్రీద్ పండుగను సుఖశాంతులతో జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.

# ఘనంగా హిందూ సాంమ్రాజ్య దినోత్సవం వేడుకలు





**చెరుకుపల్లి మండలం జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గ పరిధిలోని భట్టిప్రోలు లో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా హిందూ సాంమ్రాజ్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జ్యేష్ట శుద్ధ త్రయోదశి రోజున హిందూ పాదశాహి శివాజీ చత్రపతిగా బిరుదు ఇచ్చి బంగారు సింహాసనంపై ఉంచి పట్టాభిషేకం చేసిన రోజును హిందూ సామ్రాజ్య దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ తల్లి జిజియా బాయి రామాయణ మహాభారత వీర గాథలను తెలియజేస్తూ సమర్థ రామదాసు గురువుగారి మార్గదర్శకత్వంలో తన 17వ సంవత్సరము నుండి 72 కోటలను జయించి 12 చదరపు కిలోమీటర్ల పరిధిలో 300 కోట్లను నిర్మించి హిందూ సామ్రాజ్యాన్ని నెలకొల్పిన చత్రపతి శివాజీదని ఈ తరం వారికి ఆనాటి ఘన చరిత్ర వివరించారు. అలాగే హిందూ ధర్మ రక్షకుడిని అందరూ ఛత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేల్పూరు శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, రావూరి సత్యనారాయణమూర్తి, చింతల మురళీకృష్ణ, క్రాప రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్ళికి ఎమ్మెల్యేసుజనా చౌదరి ఆపన్న హస్తం

***100 కేజీల బియ్యం అందించిన ఎన్ టి ఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎన్డీఏ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్***



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజలకు ఆపత్కాలంలో నేనున్నానంటూ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి తనదైన శైలిలో నియోజవర్గ ప్రజల కోసం విద్య ,వైద్యం, ఆరోగ్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. పేదలకు అండగా నిలుస్తున్న ఆయన నిరుపేద అయిన షేక్ అల్తాఫ్ కుటుంబానికి 100 కేజీల బియ్యం అందించారు రాజరాజేశ్వరి పేటకు చెందిన అల్తాఫ్ టైలరింగ్ చేస్తూ జీవనోపాధి సాగిస్తున్నారు . తన ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని తన కూతురు పెళ్లి నిమిత్తం సాయం చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ను కోరారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ప్రత్తిపాటి శ్రీధర్ , అడ్డూరి శ్రీరామ్ 100 కేజీల బియ్యం అందించి చేయూతనిచ్చారు . ఎమ్మెల్యే సుజనాకు అల్తాఫ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య, కే శివశర్మ, బెన్నా భక్తుల సోమేశ్వరరావు, కందుల సుబ్రహ్మణ్యేశ్వర రావు, అవ్వారు బుల్లబ్బాయి, బాయన హేరంభ కుమార్, నున్న కృష్ణ, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు, కుంచెం శివకుమారి,సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు గడ్డిపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు...

## జీవీఎంసీకి కమిషనర్ కావాలి

**విశాఖపట్నం, జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**నాలుగు నెలలుగా విశాఖ కమిషనర్ లేకపోవడం సరికాదని, దీనిపై కార్పొరేటర్లతోపాటు ఎమ్మెల్యేలంతా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపిద్దామని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ప్రతిపాదించారు. రోడ్లను తవ్వేసి సరిగా పూడ్చడం లేదని ఫిర్యాదు చేశారు.

# అట్టహాసంగా ప్రారంభమైన మసూల బీచ్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు

**కార్యక్రమానికి కుటుంబ సమేతంగా హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్**



**: మచిలీపట్నం జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**శుక్రవారం సాయంత్రం ఆహ్లాదకరమైన మంగినపూడి బీచ్ ఒడ్డున మసూల బీచ్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. గాయని గీతా మాధురి సంగీత విభావరి, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, జబర్దస్త్ టీమ్ హాస్య భరిత నాటికలు, మిమిక్రీతో ప్రేక్షకులకు ఆద్యాంతం వినోదాన్ని పంచారు. కార్యక్రమానికి రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. జబర్దస్త్ టీం జితేంద్ర,



బుల్లెట్ భాస్కర్ సినీ, రాజకీయ నేతలను అనుకరిస్తూ చేసిన మిమిక్రీ ఆకట్టుకుంది. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తదితర రాజకీయ నాయకుల గొంతును అద్భుతంగా అనుకరించి ప్రేక్షకులకు హాస్యాన్ని పంచారు.అదేవిధంగా బుల్లెట్ భాస్కర్, ఫైమా, నూకరాజు, జితేంద్ర ఉత్తమ భార్య భర్తలకు లక్ష రూపాయల బహుమతిపై ప్రదర్శించిన హాస్య నాటిక ప్రేక్షకులను నవ్వులు పూయించింది.అక్షాఖాన్ బృందం చుట్టమల్లే చుట్టేస్తుంది తుంటరి చూపు.. కళ్ళజోడు పాప చూడు.., హే నేను నాటు గోలినే.., తదితర సినీ గీతాలకు నర్తించి యువతను ఉర్రూతలూగించారు.గాయకులు గీతా మాధురి, హర్ష చావ్లా, దేవర సినిమాలోని చుట్టమల్లే చుట్టేస్తుంది తుంటరి చూపు.. హెయ్యారే హెయ్యా ముద్దుల మామయ్య ..యా యా జై బాలయ్య.. టీజే టిల్లు వేరు.. వంటి సినీ గీతాలు అద్భుతంగా ఆలపించి ప్రేక్షకుల్లో జోష్ నింపారు. గుంటూరు కారం, పుష్ప 2, భీమ్లా నాయక్, ఆర్ఆర్ఆర్ సినిమాల్లోని ఆ కుర్చీ మడతపెట్టు.. దెబ్బలు పడతాయి రాజా.. అడవి పులి గొడవపడే.. నాటు నాటు వంటి పాటలతో కుర్రకారును ఉర్రూతలూగించారు.కార్యక్రమంలో తొలిగా గుడివాడకు చెందిన శివజ్యోతి నృత్యాలయ చిన్నారుల కూచిపూడి నాట్య బృంద ప్రదర్శన అద్భుతమనే చెప్పాలి. ఈ ప్రదర్శనలో చిన్నారులు తమ హావభావాలతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు.

**చిల్లంకుర్తి వనాలిక తులసి సాంప్రదాయ నృత్య ప్రదర్శన,**ఘంటసాల మండలం, చుట్టూర్పు గ్రామానికి చెందిన నాంచరయ్య బృంద సభ్యుల డప్పు కళాకారుల నృత్య ప్రదర్శన, గూడూరుకు చెందిన ఆంజనేయులు బృందం మహిళల కోలాటం తదితర ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉదయబాను తన యాంకరింగ్ తో పిన్నలను పెద్దలను అలరించారు.జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ కృష్ణయ్య, కార్యక్రమ నోడల్ అధికారి మెప్మా పీడి సాయిబాబు, కూటమి నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గోపు సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 7 (వార్తప్రభ)** పట్టణంలో బలుసుపాడు రోడ్డులో గల ఈద్గా నందు బక్రీదు పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ముస్లింలను కలిసి అలింగనం చేసుకొని బక్రీదు శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).

## పవర్ లిఫ్టింగ్ పోటీలలో పథకాలు సాధించిన వారిని అభినందించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జూన్ 7 (వార్తప్రభ)**12వ సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ మరియు మాస్టర్స్ ప్రకాశం జిల్లా ఒంగోలులోని డాక్టర్ పనంద్ మినీ స్టేడియంలో పురుషులు మరియు మహిళలకు 12వ సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ మరియు మాస్టర్స్ పవర్‌లిఫ్టింగ్ మరియు బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ మే 31 నుండి జూన్ 2- వరకు జరిగిన పోటిలలో భాగం గా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట కు చేందిన జి వెంకటేశ్వరావు(మాస్టర్స్ గోల్డ్ మెడల్ మరియు స్ట్రాంగ్ మెన్ టైటిల్). ఎస్ ప్రహర్షిణి(సబ్ జూనియర్ గోల్డ్ మెడల్, సీనియర్ కాంస్య పతకం).జి నాగ సాయి గీతిక(జూనియర్ సిల్వర్ మెడల్, సీనియర్ సిల్వర్ మెడల్).ఎం తిరుపతమ్మ(జూనియర్-సీనియర్ బంగారు పతకం, జూనియర్ మరియు సీనియర్ విభాగాల్లో బలమైన మహిళల టైటిల్.ఎస్కె అబ్దుల్ వహాబ్((సీనియర్-రజత పతకం మరియు కాంస్య పతకం).మొత్తం ఓవరాల్ ఛాంపియన్షిప్ స్త్రీలు మరియు పురుషులు రెండవ స్థానంగా నిలిచారు. ఈ సందర్భంగా పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజేతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## అమరావతి రాజధానిపై వైసీపీ విష ప్రచారం మానుకోవాలి...

***అమరావతి రాజధాని మహిళలను కించపరిచిన వారిని అరెస్ట్ చేయాలి.***

***దేవతల రాజధాని అమరావతి.***

***టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్***



**అమరావతి జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** అమరావతి రాజధానిపై సాక్షి మీడియా ద్వారా జగన్ వైసిపి పేటియం బ్యాచ్ విష ప్రచారం చేయడానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు. అమరావతిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధాని దేవతల రాజధానిని మహిళల కించపరిచే విధంగా మాట్లాడిన వైసీపీ నేతల పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మంగళగిరి రూరల్ పోలీసులకు పాతర్ల ఫిర్యాదు చేశారు. అమరావతి రాజధాని పై విష ప్రచారం చేస్తున్న వైసీపీ నేతలపై డిజిపి చొరవ తీసుకుని వెంటనే వారిని అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా శవం దొరుకుతుందా అని గుంటకడ నక్కలా వైసిపి పేటీఎం బ్యాచ్ ఎదురు చూస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ ఎవరు చనిపోయినా కూటమి ప్రభుత్వానికి అంటగట్టి ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాజధాని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం వైసిపి నేతలకు మంచిది కాదన్నారు. మహిళలను ఎవరైనా సరే కించపరిస్తే వారు కాలగర్భంలో కలిసిపోతారని ఆయన హెచ్చరించారు. అమరావతి రాజధాని పై జగన్ వైసీపీ నేతలు విషం కక్కుతున్నారని ఆయన విమర్శించారు. గత ఐదేళ్లలో జగన్ హయాంలో అమరావతి రైతులను పోలీసులతో కొట్టించి హింసించారని వారిపై అక్రమ కేసులు పెట్టారని, కృష్ణాయ పాలెం కు చెందిన దళిత రైతులపై దళిత రైతులతోనే ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ యాక్ట్ కేసు పెట్టి దళిత రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా ఆయనకు సిగ్గు రాలేదని ఆయన అన్నారు ఎవరైనా మహిళల్లో కించపరిస్తే వారికి పుట్టగతులు ఉండవని వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు అమరావతి రాజధానిపై జగన్ అతను పేటీఎం బ్యాచ్ పై శాచికానందమన్నారు. గత ఐదేళ్లు జగన్ ఎక్కడ నుండి పరిపాలన చేశారో ఆ రాజధానిని పై విషం చిమ్మటం మంచిది కాదన్నారు. ఇప్పటికైనా అమరావతి రాజధానిపై విషం చిమ్మటం మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

## తొలిసారిగా ఏపీలో జాతీయ స్థాయి కయాకింగ్ పోటీలు

- **మంగినపూడి బీచ్ వేదికగా మూడు రోజులుగా సాగుతున్న పోటీలు**
- **పోటీలపై ఆసక్తి చూపుతున్న చిన్నారులు**

**మచిలీపట్నం జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**మసులా బీచ్ ఫెస్ట్ లో భాగంగా నిర్వహిస్తున్న కెనాయింగ్ అండ్ కయాకింగ్ సముద్రపు అలల మధ్య ఎంతో ఉల్లాసభరితంగా జరుగుతుంది. పోటీలను తిలకించేందుకు వీక్షకులు భారీ సంఖ్యలో కుటుంబ సభ్యులతో సముద్ర తీరానికి చేరుకొని ఆనందిస్తున్నారు. మొదటిసారి మచిలీపట్నం సముద్ర తీరంలో ఈ పోటీలు జరుగుతుందడంతో చూసేందుకు చిన్నారులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు. వీక్షకులతో బీచ్ సందడిగా మారింది. మసులా బీచ్ ఫెస్ట్-2025లో భాగంగా 3వ జాతీయ స్థాయి సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ జరుగుతోంది. కెనాయింగ్ అండ్ కయాకింగ్, కానోయీ స్లాలోమ్, కానో పోలో, డ్రాగన్ బోట్, సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ విభాగాల్లో ఆంధ్రప్రదేశ్ లో పోటీలు నిర్వహిస్తున్నారు. ఇండియాలో మూడోసారి, ఆంధ్రప్రదేశ్ లో మొదటి సారి జాతీయ స్థాయిలో సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మిక్స్‌డ్, మాస్టర్స్ విభాగాల్లో 200, 500, 2000, 5000 మీటర్ల విభాగంలో పోటీలు జరిగాయి.

**కెనాయింగ్ అండ్ కయాకింగ్ పై చిన్నారుల ఆసక్తి** కెనాయింగ్ అండ్ కయాకింగ్ లో శిక్షణ పొందేందుకు చిన్నారులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. సబ్ జూనియర్ విభాగంలో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడంతో తల్లిదండ్రులతో పాటు చిన్నారులు ఆసక్తి



కనబరుస్తున్నారు. జలక్రీడ కావడంతో చిన్నారులు అలల మధ్య పడవ పోటీలను ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కెనాయింగ్ అండ్ కయాకింగ్ అత్యంత ఆదరణ పొందుతుంది. రాష్ట్రంలో ఈ క్రీడా దినదినాభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం విశాఖపట్నంలో శిక్షణనిస్తున్నారు.

**క్రీడాకారులకు మంత్రి అభినందనలు :**మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, శాప్ ఛైర్మన్ రవి నాయుడు శనివారం బీచ్లో జరుగుతున్న జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ, ఆహ్వానపు వాలీబాల్, జాతీయ స్థాయి సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ పోటీలను పర్యవేక్షించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ జయప్రదం చేయాలి

**విగ్రహ కమిటీ ప్రతినిధులు**





**జగ్గయ్యపేట జూన్ 7 (వార్తప్రభ)**పట్టణంలో ఆవిష్కరించనున్న చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని విగ్రహ కమిటీ ప్రతినిధులు శనివారం విలేకరుల సమావేశంలో విగ్రహ కమిటీ ప్రతినిధులు పిన్నం వెంగళరావు, నోముల రఘు, పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్ , అల్లి రవి చంద్ లు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో ఈ నెల 9వ తారీకు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట లోని విజయవాడ రోడ్ లో శివాజీ సర్కిల్లో 11 అడుగుల కోటపై గుర్రంపై చత్రపతి శివాజీ మహారాజ్ 13 అడుగుల విగ్రహ ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్లు వివరించారు. ఈ నెల 9న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో చాముండేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామి వారు, శైవ క్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివ స్వామి, గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ చిట్ట లక్ష్మీనరసింహ శాస్త్రి, ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారకు శ్రీరాం భరత్ కుమార్ లు ఆధ్యాత్మిక అతిథులుగా పాల్గొంటారని అన్నారు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశనేని శివనాథ్ చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య లు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.విశిష్ట అతిథులుగా మాజీ మంత్రి ,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు , జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, నెట్టెం రఘురాం, మాజీ ప్రభుత్వ విప్, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను, జగ్గయ్యపేట పురపాలక సంఘం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,బిజెపి జగ్గయ్యపేట నియోజకవర్గం కన్వీనర్ మన్నే శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ కన్వీనర్ తన్నీరు నాగేశ్వరరావు లు పాల్గొనన్నట్లు తెలిపారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హిందూ బంధువులందరూ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ హిందూ సమ్మేళనంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

## మనోవేదనకు గురై చటాకాయ సర్పంచ్ ఘంటసాల శేషగిరిరావు మృతి.

- **కనిపించని దెబ్బతో, తీవ్ర వేదనకు గురై మరణించాడు అంటున్న గ్రామస్తులు.**
- **ఎమ్మెల్సీ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్, భలే యేసు నివాళులర్పించారు.**





**కైకలూరు జూన్ 7 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, చటాకాయ సర్పంచ్ ఘంటసాల శేషగిరిరావు మృతి చెందారు. చటాకాయ గ్రామంలో గ్రామ పెద్దలదే తుది తీర్పు ఆ పెదరాయుళ్లను ఎదిరిస్తే ఆ గ్రామాలలో ఇలా మధ్యంతరంగ మృతి చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. శనివారం చటాకాయ గ్రామ సర్పంచ్ ఘంటసాల శేషారావు ఆకస్మికంగ రాత్రిమృతి చెందడం జరిగింది. ఈయన గ్రామంలో గత నలభై సంవత్సరాలుగా గ్రామ అభివృద్ధికి కట్టుబడి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో చటాకాయి గ్రామంలో దాదాపు 100 ఎకరాల చెరువును తవ్వించడం జరిగింది. గ్రామాభివృద్ధిలో ఈయన పాత్ర ప్రధానం అని చెప్పవచ్చు అలాంటి మంచి వ్యక్తిని గ్రామములో జరిగిన కొన్ని గొడవలకు దుష్ట శక్తులు తోడై పంచాయితీ లో సమావేశం ఉందని పిలిపించి ఆయనపై దాడి చేయించడం జరిగింది. ఈదాడిలో కనిపించని దెబ్బలతో ఆయన దేహం కుదేలై మానసికంగ, మనోవేదన గురై మృతి చెందటం జరిగిందని ఆ గ్రామం ప్రజలే ఆరోపిస్తున్నారు. గొడవలు జరిగి పంచాయతీలో ఆయనపై దాడి జరగకుంటే, ఈ రోజు ఆయన మృతి చెందే వాడు కాదని పలువురు వాపోతున్నారు. ఏమైన గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినటువంటి, మూడుసార్లు తమ కుటుంబం చటాకాయ గ్రామానికి సర్పంచిగ సేవలందించటం గ్రామ అభివృద్ధికి తోడ్పడినటువంటి వ్యక్తి సర్పంచి హోదాలోనే మృతి చెందటం తీవ్ర కలకలం కలిగిస్తుంది. ఈయన మృతికి కారణం కొంతమంది అధికారులు ప్రజాప్రతినిధులు తమ పబ్బం గడుపుకోవటానికి చూశారు తప్ప గ్రామంలో సమావేశం నిర్వహించి ప్రజల మధ్యన కలహాలు లేకుండ కలసి మెలిసి ఉండే విధంగ వారు కృషి చేయలేదని చెప్పలేదని గ్రామస్తులే వాపోతున్నారు. గ్రామంలో గొడవలను శాంతియుతంగ పరిష్కరించలేకపోవటం గ్రామాలలో తగాదాలు కొట్లాటలో ఉండవచ్చు కానీ మానసికంగా మనోవేదనకు గురిచేసి మనుషులు మృతి చెందే సంస్కృతిని కలిగి ఉండటం దారుణం ఇప్పటికైన ఆ గ్రామములు శాంతియుతంగ ప్రజల జీవించే విధంగ మెలగాలని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇకనైనా గ్రామంలో గొడవలు లేకుండా శాంతియుతంగా జీవించే విధంగ ఉండాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, వడ్డీ సాధికారక కన్వీనర్ బలే యేసు రాజు, ఆయన పార్థివ దేహానికి పూలమాలలేసి వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

## సుజనా చౌదరి ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).



**జగ్గయ్యపేట జూన్ 7 (వార్తప్రభ)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి గారిని హైదరాబాదులోని వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , వారి సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ పరామర్శించారు. ఇటీవల సుజనా చౌదరి లండన్ లో ఓ ప్రమాదంలో గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య , సాయి ప్రసాద్ సుజనా చౌదరి ని హైదరాబాదులో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణకు ఉదయభాను కి ఆహ్వానం.



**జగ్గయ్యపేట జూన్ 7 (వార్తప్రభ)**ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మాజీ రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ని చత్రపతి శివాజీ విగ్రహ కమిటీ ప్రతినిధులు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు శనివారం ఉదయభాను గారి స్వగృహం నందు కలిసి సోమవారం నాడు జగ్గయ్యపేట హిందూ చైతన్య వేదిక వారి ఆధ్వర్యంలో విజయవాడ రోడ్డు నందు ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనవలసినదిగా ఆహ్వానం అందించి చత్రపతి శివాజీ మహారాజ్ జ్ఞాపకను విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠ కమిటీ సభ్యులు పబ్బతి నరేంద్ర , పిన్నం వెంగళరావు , అల్లి రవి చంద్ , మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు , ఎన్ఎస్పీ డి సి 1 చైర్మన్ ధారవతు బాల్య నాయక్ , బుదవాడ మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి, సత్యానికి ప్రతీక బక్రీద్ - సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 7 (వార్తప్రభ)**ముస్లింలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగలో రంజాన్ తర్వాత బక్రీద్ ఒకటని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ సత్తార్ శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని ఉదయభాను నివాసం నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగం,సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశం అన్నారు. వ్యక్తిగత స్వార్థాన్ని వీడి త్యాగాలకు సిద్ధపడినప్పుడే సమాజ హితం సాధ్యపడుతుందని తెలిపారు. ఈ బక్రీద్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, నాయకులు ఆలీ అస్గర్, అడ్వకేటెడ్ సామినేని రాము, పుప్పాల భరత్ సాయి, గొర్రెపాటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో ఇరువురికి తీవ్ర గాయాలు



**జగ్గయ్యపేట జూన్ 7 (వార్తప్రభ)**పట్టణం ముక్త్యాల రోడ్డు లో గల మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ వద్ద ఎదురు ఏదురు స్పీడ్ గా ఉన్న బైక్ గుద్దుకోవ్వడంతో ప్రమాదం జరిగి తీవ్ర గాయాల పాలైయ్యారు.సమాచారం తెలుసుకున్న జగ్గయ్యపేట పోలీసు యస్ఐ జి రాజు హుటాహుటిన వచ్చి క్షతగాత్రులను 108 అందుబాటులో లేకపోవడంతో కెసిపి సిమెంట్ అంబులెన్స్ ని పిలిపించి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించడం జరిగింది.ప్రమాదానికి కారణాలను పరిశీలించిన యస్ఐ జి రాజు తారు రోడ్డు పై ఉన్న గ్రావెల్ ని తొలగించాలని ఆర్ అండ్ బి డిఇ కి ఫోన్ ద్వారా తెలియజేసారు.స్పందించిన ఆర్ అండ్ బి డిఇ సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తామని ఫోన్ తెవియజేసిన్నట్లుగా యస్.ఐ జి రాజు తెలియజేశారు.

# మరణిస్తే డబ్బు తోటి సరిపెడతారా ?

**● పాణం తీసి సెటిల్మెంట్ చేస్తే సరిపోతుందా ? ● వైద్యం వికటించి పి ఎం బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో వ్యక్తి మృతి ● నడుము నొప్పితో వచ్చిన పేషెంట్ వైద్యం వికటించి పత్తిపాటి కోటేశ్వరరావు 55 మృతి ● ఎమ్ ఎస్ న్యూరో సర్జన్ చేయాల్సిన వైద్యం.. ఆర్థోపెటిక్ డాక్టర్ చేశారు**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**చుంచుపల్లి,:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఆంధ్రప్రదేశ్ కి చెందిన కకరాయి కంభంపాడు ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల వాసి వైద్యం వికటించి పి ఎం బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో పత్తిపాటి కోటేశ్వరరావు 55 మృతి చెందారు. వెన్ను నొప్పితో బాధపడుతున్న పత్తిపాటి కోటేశ్వరరావు జూన్ 2 వ తారీకు పి ఎం బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యారు. 6 వ తేదీన డాక్టర్ ఆపరేషన్ చేద్దామని మత్తు మందు ఇచ్చారు. మత్తు ఇంజెక్షన్ డోస్ ఎక్కువగా ఇవ్వడంతో మత్తు లో నే కొత్తగూడెం హాస్పిటల్ పి ఎం బ్రదర్స్ మల్టీ స్పెషాలిటీ లోనే మృతి చెందాడు అని అంటున్న కుటుంబ సభ్యులు. ఆక్సిజన్ అందడం లేదని గొంతు వద్ద హోలేసి పైపులు వేయడం జరిగింది.కానీ సీరియస్ గా ఉంది అంటూ ఖమ్మం హాస్పిటల్ కి డాక్టర్ లేకుండానే తరలించిన కొత్తగూడెం హాస్పిటల్ యజమాన్యం.బీపీ పెరగడంతో ఆపరేషన్ చెయ్యలేదని ఖమ్మం తీసుకువెళ్లాలని అంబులెన్స్ లో ఖమ్మం పంపించామని అంటున్న ఆస్పత్రి యజమానులు. మృతుడు కోటేశ్వరరావుకు ముగ్గురు ఆడపిల్లలు. అర్హత లేని వైద్యం చేయడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యుల ఆవేదన.వెన్ను నొప్పితో ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎంతో నమ్మకంతో చికిత్స నిమిత్తం వచ్చిన అతను శవమై తిరిగి వెళ్లడంతో బంధువులు విలపిస్తున్న తీరు పలువురు కంటతడపెట్టించాయి.. కొత్తగూడెం హాస్పటల్లోనే చనిపోకపోతే నష్టపరిహారం ఎందుకు చెల్లించారు ? హాస్పటల్లో ఉన్న పేషెంట్ కు మత్తుమందు ఇచ్చిన డాక్టర్ ఎవరు ? సీరియస్ గా ఉంది అని పేషెంట్ ని ఖమ్మంకు డాక్టర్ లేకుండానే ఎలా పంపించారు ? ఏది ఏమైనాప్పటికీ వైద్యం వికటించి ఒక నిండు ప్రాణం బలి అయిన పరిస్థితి ఏర్పడింది. డబ్బు చెల్లిస్తే సరిపోతుందా ? ఇటువంటి డాక్టర్లపై చర్యలు ఎవరు తీసుకోరు అనే ప్రశ్నగానే ? నడుము నొప్పితో వచ్చిన అతనికి ఏ డాక్టర్ వైద్యం చేయాలి ఎవరు వైద్యం చేస్తే అతను మృతి చెందాడు . డాక్టర్ నిర్లక్ష్య వైద్యానికి మరణిస్తే డబ్బు తోటి సరిపెడతారా ?హాస్పటల్ పై వైద్యుడు పై ఎవరు చర్యలు తీసుకోరా ? అడిగేవారు లేక ఇలానే కొనసాగుతుందా ? అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

# గరుడ పురాణం ప్రకారం ఇటువంటి వ్యక్తుల స్నేహం మహా ప్రమాదం.. వీలైంత దూరం పెట్టాల్సిందే..



నీ స్నేహితులు ఎవరో చెబితే..నువ్వెలాంటి వాడివో నేను చెబుతా అనే సామెత ఉంది. ఎందుకంటే నీ స్నేహితులను బట్టి నీ వ్యక్తిత్వాన్ని అంచనా వేస్తారు. ఇదే విషయాన్నీ గరుడ పురాణం కూడా పేర్కొంది. సహవాసం ఖచ్చితంగా ఒక వ్యక్తి జీవితంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. సహవాసం మంచిదైతే ఆ వ్యక్తి జీవితం సరైన దిశలో వెళుతుంది.. ఆ వ్యక్తి సహవాసం చెడ్డదైతే మంచి వ్యక్తి కూడా తప్పుడు మార్గంలో వెళ్లి తన జీవితాన్ని పాడు చేసుకుంటాడు. ఇటువంటి వ్యక్తుల సహవసనికి దూరంగా ఉండమని చెబుతోంది గరుడ పురాణం.గరుడ పురాణం కొంతమంది వ్యక్తుల సహవాసం ఎలాంటి ఫలితాలను ఇస్తుందో చెబుతుంది. వారి నుంచి దూరం పాటించడం తెలివైన పని. గరుడ పురాణం సనాతన ధర్మంలోని 18 గొప్ప పురాణాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. గరుడ పురాణం మనుషుల భవిష్యత్తుకు శుభాలను కలిగించే అనేక విధానాలను ప్రస్తావించింది. గరుడ పురాణం జీవితం నుంచి మరణం వరకూ మాత్రమే కాదు.. మరణం తరువాత జరిగే సంఘటనలను కూడా వివరిస్తుంది. గరుడ పురాణం ప్రకారం కొంతమంది వ్యక్తుల సహవాసం కష్టాలు, నష్టాలను కలిగిస్తుంది. కనుక అటువంటి వ్యక్తులకు దూరంగా ఉండలని చెప్పింది. అలా దూరం పాటించాల్సిన ఆ ఐదుగురు వ్యక్తుల గురించి తెలుసుకుందాం.అదృష్టం మీద ఆధారపడి జీవించే వారికీ దూరంగా కొంతమంది అదృష్టం మీద మాత్రమే ఆధారపడతారు. అలాంటి వారు ఏ పని చేయరు సరికదా.. ఇతరులను కూడా అదే విధంగా జీవించమని ప్రేరేపించడానికి ప్రయత్నిస్తారు. అయితే జీవితంలో ఏ పని చేయకుండా ఖాళీగా కూర్చునే వారిని అదృష్టం కూడా ఆదుకోదు. పని చేయడం ద్వారా అదృష్టాన్ని మార్చుకోవచ్చు, అంతేకాని లక్ ని నమ్ముకుని దానిపై ఆధారపడి సమయాన్ని వృధా చేసుకుని జీవించే వారి అదృష్టాన్ని ఎవరూ మార్చలేరు. కనుక ఇటువంటి ఆలోచన ఉన్నవారికి వీలైనంత దూరంగా ఉండండి.ప్రతికూల మనస్తత్వం ఉన్న వ్యక్తులకు దూరంగా చాలా మంది జీవితంలో చాలా ప్రతికూల ఆలోచనలతో ఉంటారు, ప్రతిదానిలోనూ ప్రతికూలతను చూస్తారు. అలాంటి వ్యక్తులు ఎల్లప్పుడూ ఇతరుల విజయానికి అడ్డంకిగా మారతారు. అలాంటి ప్రతికూల ఆలోచనాపరులు మన చుట్టూ నివసిస్తుంటే.. వారికి దూరంగా ఉండటం తెలివైన పని.అహాన్ని ప్రదర్శించే వ్యక్తులకు దూరంగా కొంతమంది ప్రతి విషయంలోనూ తమను తాము గొప్పగా చూపించుకోవాలనుకు నుకుంటారు. ఇతరులకంటే తాము గొప్పగా కనిపించడం కోసం ఎల్లప్పుడూ తమను తాము గొప్పగా చూపించుకోవడానికి ప్రయత్నిస్తారు. అలాంటి వ్యక్తులు తమ అహాన్ని తీర్చుకోవడానికి ఇతరులను బాధపెట్టడానికి కూడా వెనుకాడరు. అలాంటి వ్యక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.పనికిరాని సలహాలు చెప్పేవారికి దూరంగా కొంతమందితో మాట్లాడం వలన సమయం వృధా తప్ప మరేమీ ప్రయోజనం ఉండదు. ఎందుకంటే వారు ఏ పనినీ సరిగ్గా చేయరు. ఇతరులు చేస్తుంటే కొద ఓర్వలేరు. పైగా పని చేసేవారి దగ్గరకు వెళ్లి పనికిరాని విషయాలు మాట్లాడతారు. కనుక అటువంటి వారికి దూరంగా ఉండటం మంచిది. అలాంటి వ్యక్తులతో స్నేహం చేయడం అంటే విలువైన సమయాన్ని వృధా చేసుకోవడమే.సోమరితనం ఉన్నవారికి దూరంగా సోమరితనంతో జీవించే వారు తమ వైఫల్యాలకు తామే బాధ్యుడవుతారు. అయితే సోమరి ఎల్లప్పుడూ తన వైఫల్యాలకు విధిని లేదా వేరొకరిని నిందిస్తాడు. అతను తన లోపాలను గురించి ఎన్నడూ పట్టించుకోడు. చూసుకోదు. కనుక అటువంటి వ్యక్తులకు ఎల్లప్పుడూ దూరంగా ఉండాలి.

# జాతకంలో బుధుడు బలహీనంగా ఉంటే ఈ 8 లక్షణాలు కనిపిస్తాయి.. పరిహారాలు ఏమిటంటే

జ్యోతిష్య శాస్త్రంలో గ్రహాల రాకుడు అయిన బుధుడు తెలివితేటలు, వాక్కు, తర్కం, కమ్యూనికేషన్, వ్యాపారానికి కారకుడిగా పరిగణించబడతాడు. బుధుడు మిథున రాశి , కన్య రాశి వారికి అధిపతి. ఎవరి జాతకంలో బుధుడు బలమైన స్థానాన్ని కలిగి ఉంటాడో.. అటువంటి వ్యక్తులు అత్యంత తెలివి తేటలు కలిగి ఉంటారని.. తమ తెలివితేటల ఆధారంగా సరైన నిర్ణయాలు తీసుకోగలరని, ప్రతి రంగంలో విజయం సాధించగలరని జ్యోతిషశాస్త్రంలో చెప్పబడింది. మరోవైపు ఎవరి జాతకంలోనైనా బుధుడు బలహీనంగా ఉంటే అటువంటి వ్యక్తులు సరైన నిర్ణయాలు తీసుకోలేరు. లేదా వీరు తీసుకున్న నిర్ణయాలు ప్రతికూలంగా ప్రభావితం అవుతాయి. ఈ రోజు ఎవరి జాతకంలోనైనా బుధుడు బలహీనంగా ఉంటే.. అటువంటి వ్యక్తులలో ఏ లక్షణాలు కనిపిస్తాయో ఈ రోజు తెలుసుకుందాం..తప్పుడు నిర్ణయాలు: జాతకంలో బుధుడు చెడు స్థానంలో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి సరైన నిర్ణయం తీసుకోలేడు. అటువంటి పరిస్థితిలో తప్పుడు నిర్ణయం తీసుకుని ఇబ్బంది పడతారు.జ్ఞాపకశక్తి బలహీనంగా ఉంటుంది: బుధుడు అశుభంగా ఉన్న వ్యక్తులు ప్రతి విషయాన్నీ మరచిపోతారు. ఏ పనిపై దృష్టి పెట్టలేరు..

# బాబోయ్.. సీనియర్ డైరెక్టర్లు



తమిళ సినిమాల పరిస్థితి చాలా ఏళ్ల నుంచి ఏమంత గొప్పగా లేదు. ఒకప్పుడు ఓవైపు కమర్షియల్ హిట్లతో, మరోవైపు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలతో తమిళ దర్శకులు అద్భుతాలు చేసేవారు. ఆ భాషా చిత్రాలకు తెలుగులోనూ గొప్ప ఆదరణ దక్కేది. కానీ కొన్నేళ్ల నుంచి తమిళ చిత్రాల ప్రమాణాలు బాగా పడిపోయాయి. ఒకప్పుడు గొప్ప గొప్ప సినిమాలు తీసి దేశవ్యాప్తంగా పేరు సంపాదించిన డైరెక్టర్లు.. ఇప్పుడు తీస్తున్న సినిమాలు చూసి ప్రేక్షకులు బెంబేలెత్తిపోతున్నారు.90వ దశకంలో జెంటిల్‌మన్‌తో మొదలుపెట్టి వరుస బ్లాక్‌బస్టర్లతో దక్షిణాది కమర్షియల్ సినిమా రూపు రేఖలు మార్చిన శంకర్.. గత దశాబ్ద కాలంలో ఎలాంటి డిజాస్టర్లు అందించాడో తెలిసిందే. అందులోనూ ఆయన చివరి రెండు చిత్రాలు గేమ్ చేంజర్, ఇండియన్-2 అయితే.. ప్రేక్షకుల తలలు బొప్పికట్టేలా చేశాయి. ఇక శంకర్ సినిమాలు మానేస్తే మేలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది.శంకర్ తరహాలోనే ప్రయోగాత్మక కథలకు కమర్షియల్ హంగులు అంది భారీ విజయాలందుకున్న మురుగదాస్ సైతం కొన్నేళ్లుగా పేలవమైన సినిమాలు తీస్తున్నాడు. స్పైడర్, దర్బార్ ఒకదాన్ని మించి ఒకటి డిజాస్టర్లు అయ్యాయి. ఆయన్నుంచి ఈ ఏడాది వచ్చిన సికిందర్ దారుణమైన ఫలితాన్నందుకుంది. మురుగదాస్ ఇక కోలుకుంటాడనే ఆశలేమీ కనిపించడం లేదు. మదరాసి మీద కూడా అంచనాలు తగ్గిపోయాయి.ఇక లేటెస్ట్‌గా మణిరత్నం వీరి బాటలోనే థగ్ లైఫ్‌తో పెద్ద డిజాస్టర్ తినడానికి రెడీ అయ్యాడు. మణిరత్నం గతంలో ఫ్లాప్ సినిమాలు తీసినా.. అవి ఔట్ డేటెడ్ అనిపించేవి కావు. ఆయన ట్రెండును అనుసరించే సాగుతున్నారని అనిపించేది. ఇంకా కొత్త ఆలోచనలు చేస్తున్నట్లే కనిపించేవారు. కానీ థగ్ లైఫ్ మాత్రం పరమ రొటీన్‌గా అనిపించి, ప్రేక్షకులకు విసుగు తెప్పించింది. చివరికి మణిరత్నం కూడా పూర్తిగా లయ కోల్పోయినట్లు కనిపించడంతో తమిళ లెజెండరీ డైరెక్టర్లకు ఏమైంది అని ఆశ్చర్యపోతున్నారు ప్రేక్షకులు. ఈ దర్శకులందరికీ తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. వాళ్ల సినిమాలకు ఒకప్పుడు బ్రహ్మరథం పట్టారు. కానీ ఇప్పుడు మాత్రం వాళ్ల సినిమాలంటే బెంబేలెత్తిపోతున్నారు.

# అఖిల్ పెళ్లిలో చైతూ, శోభిత ఇలా...!



అక్కినేని వారి ఇంటి పెళ్లి సందడిలో టాలీవుడ్ ప్రముఖులు పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు నాగార్జున వెళ్లి పెళ్లి ఆహ్వాన పత్రికలు అందించన విషయం తెల్సిందే. అన్నపూర్ణ స్టూడియోలో వైభవంగా జరిగిన ఈ వివాహ వేడుకలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. పెళ్లికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు అన్నీ అధికారికంగా బయటకు రాలేదు. కొన్ని ఫోటోలు పెళ్లి ఏ స్థాయిలో జరిగిందో చెప్పకనే చెబుతున్నాయి. పలువురు ప్రముఖులు హాజరు అయిన ఈ పెళ్లిలో నాగ చైతన్య, శోభిత దూళిపాళ జంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లు తెలుస్తోంది. అన్న, వదినల స్థానంలో వీరిద్దరు అఖిల్ పెళ్లిలో నిలిచినట్లు ప్రత్యక్ష సాక్ష్యులు చెబుతున్నారు.నాగ చైతన్య, శోభితలు సాంప్రదాయ దుస్తుల్లో మెరిశారు. ఇద్దరు మ్యాచ్ అయ్యే విధంగా పట్టు వస్త్రాలను ధరించారు. ఇద్దరూ సింపుల్ అండ్ స్వీట్‌గా ఉన్నారు. ఫ్యామిలీ ఫోటో నుంచి వీరిద్దరిని కట్ చేసి నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. అక్కినేని ఫ్యాన్స్ నాగ చైతన్య, శోభితల ఫోటోలను షేర్ చేస్తూ ఉన్నారు. అఖిల్, జైనాబ్ జంటతో పోల్చుతూ, నాగ చైతన్య-శోభితల జోడీ ఫోటోలను షేర్ చేస్తూ కొందరు చర్చలు మొదలు పెట్టారు. మొత్తానికి నాగ చైతన్య, శోభిత ఫోటోలు చాలా వైరల్ అవుతున్నాయి. నెట్టింట ఈ ఫోటోలు తెగ వైరల్ కావడంతో వీరిద్దరు కలిసి ఒక సినిమాలో హీరో, హీరోయిన్‌గా నటిస్తే బాగుండు అని చాలామంది అంటున్నారు.అఖిల్, జైనాబ్‌ల వివాహం వైభవంగా జరిగింది. పెళ్లి జంట కూడా ప్రముఖ డిజైనర్ రూపొందించిన వెడ్డింగ్ ఔట్ ఫిట్‌లో కనిపించారు. అన్నపూర్ణ స్టూడియోలోనే నాగచైతన్య, శోభితల వివాహం జరిగిన విషయం తెల్సిందే. అక్కడే వీరి వివాహం కూడా జరిగినట్లు తెలుస్తోంది. నాగార్జున, అమల ప్రేమకు చిహ్నంగా పుట్టిన అఖిల్ అక్కినేని ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయింది. సినిమాల్లో ఆశించిన స్థాయిలో విజయాలను సొంతం చేసుకోలేక పోయిన అఖిల్ ప్రేమలో మాత్రం సక్సెస్ అయ్యాడు. జైనాబ్ ను గత కొన్నాళ్లుగా ప్రేమిస్తున్న అఖిల్ ఇప్పుడు ఆమె మెడలో మూడు ముళ్లు వేయడం ద్వారా కొత్త జీవితంలో అడుగు పెట్టాడు.ఇక నాగ చైతన్య సినిమా విషయానికి వస్తే తండేల్ సినిమాతో మొదటి వంద కోట్ల సినిమాను దక్కించుకున్నాడు. ఆ సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో నాగ చైతన్య తదుపరి సినిమా విషయంలో అంచనాలు భారీగా ఉన్నాయి. కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా లో నాగ చైతన్య నటించబోతున్నాడు. ఆ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం కాబోతుంది. గత రెండు మూడు నెలలుగా సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఈ ఏడాది సినిమాను పట్టాలెక్కించి, వచ్చే ఏడాదిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని నిర్ణయించారు. సినిమాను దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో నిర్మించబోతున్నట్లు సమాచారం అందుతోంది.

# కళావతి కసెక్కించే పెర్ఫార్మెన్స్ ఇస్తోందా!



: బాలీవుడ్ వెబ్ సిరీస్ 'అక్క'తో కీర్తి సురేష్ ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. తిరుగుబాటు దారుల కుట్రలను తిప్పికొట్టే రివేంజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోన్న సిరీస్ ఇది. ఇదే సిరీస్ తో ధర్మరాజ్ శెట్టి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. యశ్ రాజ్ ఫిలింస్ ఈ సిరీస్ ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుంది. ఇందులో రాధిక ఆప్టే మరో కథానాయికగా నటిస్తుంది. అంటే రాధికతో కీర్తి సురేష్ పోటీ పడి నటించాల్సిన పరిస్థితి ఇది. ప్రస్తుతం సెట్స్ లో ఉన్న సిరీస్ గురించి మరిన్ని విషయాలు లీక్ అయ్యాయి. ఇందులో కీర్తి సురేష్ మాఫి యా లేడీ డాన్ పాత్ర పోషిస్తుంది. కంటెట్ కాస్త బోల్డ్ గాను ఉంటుందని తొలి నుంచి ప్రచారంలో ఉంది. అలాంటి పెర్ఫార్మెన్స్ విషయంలో రాధికా ఆప్టే ఎక్కడా తగ్గదు. బోల్డ్ సన్నివేశాల ఎలివేషన్ పరంగా తనదైన మార్క్ వేస్తుంది. అలాగని కీర్తి సురేష్ కూడా ఎక్కడా తగ్గలేదు. తొలుత రాధికతో పోటీ పడగలదా? అన్న సందేహం వ్యక్తమంది. కానీ ఆన్ సెట్స్ లో కీర్తి సురేష్ బోల్డ్ అప్పిరియన్స్ తో ఆకట్టుకుంటుందని నెట్ ఫ్లిక్స్ వర్గాల నుంచి లీకైంది. రొమాంటిక్ సన్నివేశాల్లో కీర్తి ఎక్కడా రాజీ లేకుండా నటిస్తుందిట. తెరపై ఆ సన్నివేశాలు సరికొత్త అనుభూతి పంచుతాయంటున్నారు. రాధికా ఆప్టే బోల్డ్ అప్పిరియన్స్ గురించి అందిరికీ తెలుసు. కానీ కీర్తి సురేష్ మాత్రం సినిమాల కోసమే అంత లిబర్టీ తీసుకోలేదు. అక్క సిరీస్ కోసం మాత్రం ఎక్కడా ఆలోచిం చకుండా నటిస్తుంది. బాలీవుడ్ లో స్ట్రాంగ్ కెరీర్ ని బిల్డ్ చేసుకునే ప్రక్రియలో భాగంగా రాజీ పడటం లేదు. పోటీని ఎదుర్కొని నిలబడాలంటే ఆ మాత్రం అప్పిరి యన్స్ తప్పనిసరిగా భావించి ముందుకెళ్తున్నట్లు కనిపిస్తుంది. మొత్తానికి 'అక్క' సిరీస్ లో సరికొత్త కీర్తిని చూడటం ఖాయమే.

# ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేసిన బి. సి.నేతలు "భేరి" "ఆర్కే"



**హైదరాబాద్, జూన్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)**దేశంలోని ముస్లిం ప్రజానీకానికి బక్రీద్ సందర్భంగా ఈద్ ముబారక్ బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా దేశంలో ముస్లింలు మరియు హిందువులు కలిసికట్టుగా జీవిస్తారని ఐక్యమత్యంగా ఉంటారని అన్నారు. భారతదేశంలోని ప్రజలు అన్ని మతాలను సాదరంగా గౌరవిస్తారని అన్నారు. ఇక్కడి ప్రజల మధ్య తారాతమ్యాలు ఉండవని అన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంజన సత్యనారాయణ యాదవ్, సుబ్రహ్మణ్యం, మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు దేశ ప్రజలందరికీ బక్రీద్ పండుగ ఈద్ ముబారక్ తెలియజేసారు.

# రాజు యాదవ్ అమ్మ శంకరమ్మ మరణించడం బాధాకరం

**: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ జూన్ 7 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కోలన్ హనుమంత్ రెడ్డి, (పిఏ) నార్లకంటి రాజు యాదవ్ అమ్మ శంకరమ్మ గత 9 సంవత్సరాల నుంచి క్యాన్సర్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున మరణించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి కి విషయం తెలిసిన వెంటనే 131 డివిజన్ ద్వారక నగర్ కుత్బుల్లాపూర్ లో నివాసం ఉంటున్న (పిఏ) రాజు యాదవ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. నార్లకంటి శంకరమ్మ మరణం పట్ల నివాళులర్పించి వారు ఎక్కడున్నా వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నానని అలాగే ఆ కుటుంబానికి మనోధైర్యం చెప్పి వారికి తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## విద్యారంభాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా ప్రారంభించడంలో ప్లే స్కూల్ లు ఎంతగానో ఉపయోగపడుతాయి

***బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్***



**కుత్బుల్లాపూర్ జూన్ 7 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 130 - సుభాష్ నగర్ భాగ్యలక్ష్మి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "అలస్కా ప్లే స్కూల్" ను శనివారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిల్లల విద్యా ప్రారంభంలో ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసింపచేయడంలో ప్లే స్కూల్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, భాగ్యలక్ష్మి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటి మల్లేష్, యాదగిరి, నరేందర్ రెడ్డి, ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవి పైకి చెప్పుకోలేని రోధన

***చలించిన సుజనా మిత్రా కోఆర్డినేటర్లు***
***ఎండ దెబ్బకు సొమ్మసిల్లిన కోడెదూడను చూసి సుజనామిత్ర కోఆర్డినేటర్లు ఉపశమన సేవలు***

**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రోహిణి కార్తె ఎండ వేడిమికి లేగదూడ సొమ్మసిల్లి పడిపోగా సుజనా చౌదరి టీమ్ వైద్యం చేయించి మానవత్వం చాటారు. భవానిపురం టీచర్స్ కాలనీ ప్రాంతంలో శనివారం ఎండ దెబ్బకు కోడె దూడ సొమ్మసిల్లింది. స్థానికులు మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య కు తెలుపగా ఆయన 42 వ డివిజన్ సుజనా మిత్రా ఫణిందర్ కు సమాచారం అందించారు. ఫణిందర్ తన సహచర సుజనా మిత్రాలతో కలిసి కోడెదూడకు సపర్యలు చేశారు . దగ్గరలోని వెటర్నరీ డాక్టర్ ను తీసుకువచ్చి కోడెదూడకు వైద్య సేవలతో పాటు ఆహారం అందించారు. కొద్దిసేపటి తర్వాత కోడెదూడ కోలుకోవటంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. మూగజీవి పట్ల సుజనామిత్ర కోఆర్డినేటర్లు చూపిన వాత్సల్యం పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సుజనామిత్ర కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, తిరుపతి రెడ్డి తదితరులు సేవలందించారు



